


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం। 18 జనవరి 2026

పేజీలు 8




◆ నేటితో ముగియనున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో యాగ పూర్ణాహుతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లకు అర్చకులు,వేదపండి తులు విశేష పూజలు చేశారు. అనంతరం స్వామివారి యాగశాల లో చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాది కాలు జరిపారు. అనంతరం పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం,మహదాశీ ర్వచనం చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం లో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించారు. అనంతరం వసంతోత్సవం జరిపించారు. చండీశ్వర స్వామికి సరస్విపుష్కరిణిలో అర్చకులు,ఈఓ ఎం. శ్రీనివాసరావు శాస్త్రోక్తంగా అవబృథ స్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు ఎ.శ్రీనివాసులు,ప్రధానార్చ కులు స్థానాచా ర్యులు(అధ్యాపక) వేదపండి తులు,అర్చక స్వాములు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిగతా 2లో

## శ్రీశైలంలో శాస్త్రోక్తంగా

# యాగ పూర్ణాహుతి





సుధామల్లికా (ఫైల్), పరిమళ (ఫైల్), విశాంత్ (ఫైల్)

- చిన్నారులకు విషమిచ్చి ఉరేసుకొని మహిళ ఆత్మహత్య
- భర్త కుటుంబీకుల వేధింపులా..? లేక ఆత్మహత్యలా..?
- నంద్యాలలో ఘటన

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆ తల్లికి ఏమి కష్టమొచ్చిందో ఏమో గాని ముందుగా మాటలు కూడా రాని పాలు తాగే వయస్సులో ఆ పిల్లలకు విషమిచ్చి తరువాత ఆ తల్లి మల్లికాసుధ(35) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నంద్యాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నంద్యాల టూటౌన్ పరిధిలోని ఎన్‌జిఓ కాలనీ

మిగతా 2లో

## ఆ తల్లికి ఏం

# కష్టమొచ్చిందో..!!





విగతజీవులుగా మారిన చిన్నారులు , మృతి చెందిన సుధామల్లికా

# రైలు ఢీకొని ఎలుగుబంటి మృతి

➲ పోస్టుమార్టం చేసి అంత్యక్రియలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని రైల్వే ట్రాక్‌పై ఎలుగు బంటి మృతి చెందినట్లు చలమ రేంజ్ ఇన్ చార్జ్ ఫారెస్టు ఆఫీసర్ ఉదయ్‌దీప్ తెలిపా రు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు గాజులపల్లె ఆర్ఎస్ చలమ రైల్వే

మిగతా 2లో



దహనం చేస్తున్న దృశ్యం




రైలు ప్రమాదంలో మృతి చెందిన ఎలుగుబంటికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న వైద్యాధికారులు

## దేవాలయాల భూముల పరిరక్షణ

# బాధ్యత ఈఓలదే

- భూముల ఆక్రమణ జరిగితే స్వాధీనం చేసుకోవాలి
- నంద్యాల జాయింట్ కలెక్టర్ కార్తీక్



ఆర్డీవోలు, దేవాదాయశాఖ, రిజిస్ట్రార్లతో సమీక్ష చేస్తున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేవాలయ భూముల ఆక్రమణ జరిగితే వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవాలని దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత కార్యనిర్వాహణాధికారులదేనని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో దేవాలయ భూము ల పరిరక్షణ అంశంపై జేసీ అధ్యక్షతన దేవాలయ భూముల రక్షణ కమిటీ సమాదే శం నిర్వహించారు. ఈసమా వేశంలో ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహు లు, శివనాగజ్యోతి, దేవాదాయ శాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్లతో పాటు దేవా దాయ శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహిం చారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2లో

## గంజాయి విక్రేతలు

# అరెస్టు

-ఇద్దరు వ్యక్తులు పై కేసు నమోదు.. అరెస్టు.. రిమాండ్

-1100గ్రాములు గంజాయి స్వాధీనం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**

మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడ బూరు మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలో గంజాయి పంటను సాగుచేస్తున్న కురువ మల్లికార్జున అనేవ్యక్తి తన కొట్టం వద్ద గంజాయిని తూకం వేసి అదేగ్రామానికి చెందిన కురువ ఓంకార్‌కి విక్రయిస్తుండగా శనివారం కోస్గి సిఐ బి.మంజునాథ్. పెద్దకడబూరు ఎస్ ఐ. నిరంజన్ కుమార్ రెడ్డి దాడి చేసి వారి వద్ద ఉన్న 1100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి మేజిస్ట్రేట్ ముందు హజరు పరచగా మేజిస్ట్రేట్ వారికి14రోజులు రిమాండ్ విధించినట్లు కోస్గి సిఐ మంజునాథ్ శనివారం విలేకరులకు తెలిపారు.

సూర్య



# ఆ తల్లికి ఏమి కష్టమొచ్చిందో..!!

(మొదటి పేజీ తరువాయి)

లలితానగర్‌లో నివాసం ఉంటున్న మల్లికాసుధా అనే మహిళ తన ఇద్దరు చిన్నపిల్లలు పరిమళ(2), విశాంత్ (3)లకు విషం ఇచ్చి అనంతరం తాను ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈఘటనలో ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర స్థితిలో ఉన్న మల్లికా సుధను కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె కూడా మృతి చెందింది. మృతురాలి బంధువుల ఆరోపణల ప్రకారం మల్లికా సుధా భర్తతో పాటు ఆడపడుచుల నుంచి తరుచూ మానసిక, శరీరక వేదింపులకు గురవుతూ తీవ్ర మనస్తాపానికి గురైందని తెలిపారు. మృతురాలి ఒంటినిండా గాయాల ఆనవాళ్లు ఉన్నాయని ఆమెను శారీరకంగా కూడా హింసించినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భర్త, కుటుంబ సభ్యుల పాత్రపై లోతుగా దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈఘటన నంద్యాలలో సంచలనంగా మారింది. మహిళలపై జరుగుతున్న కుటుంబ వేదింపులపై మరోసారి చర్చ కొనసాగింది. మరికొంతమంది ఇంకా మాటలు కూడా రాని ఆ పసిపిల్లలకు ఎందుకు విషం ఇవ్వాలని...ఏదైనా సమస్య ఉంటే పోరాడాలని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు సమాజంలో చాలా జరుగుతున్నాయని కన్నతల్లి తన పిల్లలను కూడా చంపుకోవడం ఎంతవరకు సమంజసమి ఆలోచనా విధానంలో మార్పు రావాలని పలువురు చర్చించుకుంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత ఈఓలదే

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వహణాధికారులపై ఉందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ ఆక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి తదుపరి సమావేశంలో చ ర్చించి ఆక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూముల పేర్లను ఆన్‌లైన్‌లో మ్యుటేషన్ చేయించే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లకు సూచనలు జారీ చేయాలని ఆర్డీవోలను జేసీ ఆదేశించారు.

# రైలు ఢీకొని ఎలుగుబంటి మృతి

(మొదటి పేజీ తరువాయి)

స్టేషన్‌ల మధ్యలో గాజులపల్లి ,బసాపురం బీట్‌ల పరిధిలో రైల్వే ట్రాక్‌పై ఎలుగుబండి మృతి చెందినట్లు సమాచారం వచ్చిందన్నారు. టైగర్ ప్రాజెక్టు డిప్యూటి డైరెక్టర్ విజయకుమార్ ఆదేశాల మేరకు మృతి చెందిన ఎలుగుబంటిని పరిశీలించి సమాచారం అందించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో గాజులపల్లె పశువైద్యాధికారి డాక్టర్ శివనంద్‌చే ఎలుగు బంటికి పోస్టుమార్టం నిర్వహించామన్నారు. ఎలుగు బంటికి సుమారు 8సంవత్సరాలు వయస్సు ఉంటుందన్నారు. పోస్టుమార్టం అనంతరం అధికారుల సమక్షంలో దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చలమ సెక్షన్ ఆఫీసర్ విజయవర్ధన్. గాజులపల్లె బీట్ ఆఫీసర్ మద్దిలేటిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చేదుబావికి ఇనుప కంచే ఏర్పాటు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామంలో స్థానికమండల పరిషత్ ప్రాథమిక (ఉర్దూ) పాఠశాల ఆవరణంలో ఉన్న చేదుడు బావికి శనివారం ఇనుప కంచే ఏర్పాటు చేశారు. అయితే పాఠశాలలో చదువుతు న్న విద్యార్థుల యొక్క భద్రతనుదృష్టిలో ఉంచుకుని స్థానికులు బావిపై ఇనుపకం చేను వేయించడం జరిగిందని గ్రామ పంచా యతీ అభివృద్ధి అధికారి మంజునాథ్ తెలిపారు. అలాగే బావికి ఇనుప కంచే ఏర్పా టు చేయడంవలన పాఠశాల ప్రధానోపాధ్యాయులు. విద్యా ర్థులతల్లి దండ్రులు పంచాతీ అభివృద్ధికి కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :**నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యా యి. ఈ పోటీలను స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్ జంప్, త్రోబాల్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఎల్లప్ప తెలిపారు.



# శ్రీశైలంలో శాస్త్రోక్తంగా యాగ పూర్ణాహుతి

(మొదటి పేజీ తరువాయి)





**సదస్యం - నాగవల్లి :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణ మండపంలో సదస్యం – నాగవల్లి కార్యక్రమాలను నిర్వహించారు. సదస్యం కార్యక్రమంలో వేదపండి తులు వేదస్వస్తి చేశారు.నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన కల్యాణోత్సవం జరిపించిన అమ్మవారికి ఆగమశాస్త్ర సంప్రదాయం మేరకు మెట్టెలు,నల్ల పూసలను సమర్పించారు.

**ధ్వజావరోహణ :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజున ఆలయ ధ్వజస్తంభంపై అవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేశారు.

**నేటితో ముగియనున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు :** ఆదివారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లు అశ్వవాహన సేవలో భక్తులకు దర్శనమిస్తారు.అనంతరం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం,ఏకాంతసేవ జరిపిస్తారు.ఆయా ఉత్సవాలతో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

# నేడు ఏకపాత్రాభినయ పోటీల ప్రదర్శన

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక వారిచే స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి, స్మారక రాష్ట్ర స్థాయి ఏకపాత్రాభినయ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 60మంది రంగస్థల కళాకారులు నగరంలో ని టీజీవి కళాక్షేత్రంలో వివిధ రూపాల ఏకపాత్రాభినయ పోటీలు రెండు రోజులు ఘనంగా జరుగనున్నట్లు జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక సమన్వయకర్త బైలుప్పుల షఫీవుల్లా తెలిపారు. శనివారం టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్యతో కలిసి కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ పౌరాణిక, సాంఘీక ఏకపాత్ర లువిభిన్నంగా,వినూత్నంగాప్రదర్శించనున్నట్లుతెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, మొమెంటో, ప్రశంసాపత్రం అందచేయనున్నట్లు పోటీల నిర్వాహక కార్యవర్గ సభ్యులు తెలిపారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# ఉపాధి హామీ చట్టంను రక్షించుకునేందుకు ఐక్యపోరాటం

**- ఫిబ్రవరి 12న గ్రామాల సార్వత్రిక సమ్మె**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధిహామీ చట్టంను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తు పేదల కడుపు కొడుతుందని అందుకు గాను ఉపాధిహామీ చట్టంను రక్షించుకునేందుకు గాను ఐక్యపోరా టలకు సిద్ధం కావాలని ఏపీ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కేవీ. నారాయణ పిలుపునిచ్చాడు. గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ ఆధ్య క్షతనం వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ, మండల కమిటీ భాధ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యసాయ కార్మికసంఘం నాయకులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టసవరణ గ్రామీణ ప్రాంతాల కూలీలకు, పేదలకు నష్టం కలిగించేందిగా ఉందని కేవలం పేరు మార్పుగానే కాకుండా చట్టం లో సమూల మార్పులు తీసుకువచ్చారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 100 దినాల నుంచి 125 దినాల పని రోజులు పెంచా మని తెలుపుతున్నప్పటికి అవి మోసపూరిత మాటలని చట్టం లో ప్రజల హక్కులను పూర్తిగా మార్చి వేశారని ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం దిశగా సాగుతుందన్నారు. కావున వ్యవసాయ కార్మిక సం ఘం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 వరకు గ్రామీణ ప్రాంతాల లో సభలు సమావేశాలు నిర్వహిస్తామని 26వ తేదిన గాంధీ విగ్రహాల ముందు నిరసన తెలుపుతామన్నారు. ఫిబ్రవరి 12న గ్రామీణ ప్రాంతాలలో సార్వత్రిక సమ్మె నిర్వహిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ లో తీసుకువచ్చిన మార్పులను వెంటనే రద్దు చేయాలని పేదలకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, సంఘం నాయకులు తిక్కన్న, బాలకృష్ణ నాగన్న, రామాంజినేయు లు, సురేంద్ర, దేవేంద్ర, కృష్ణ శ్రీనివాసులు, ఉచ్చురప్ప, గ్రహారిమయ్య, మహబుబ్ బాషా, కేసి రాముడు యూసుబ్బాషా, రవి నరసన్న శిఖామణి గుంటవు. శివ పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ

# మంత్రి ఫరూక్‌తో ఉర్దూ అకాడమీ చైర్మెన్ భేటీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఏపి ఉర్దూ ఆకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూక్ షూబ్లీ శనివారం నంద్యాలలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉర్దూ బాషా వికాసం, ఉర్దూ అకాడమీ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. ఉర్దూ అకాడమీని మరింత బలోపేతం చేయడం, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణతో పాటు మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరంపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఉర్దూ బాష పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చించారు. గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల అనంతరం అకాడమీ ద్వారా చేపట్టనున్న నూతన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉర్దూ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో మంత్రి సహకారంతో ఉర్దూ అకాడమిని దేశంలోనే నెంబర్ 1గా తీర్చిదిద్దుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ బాష సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఫరూక్‌తో సమావేశమైన ఉర్దూ అకాడమి చైర్మెన్ మహమ్మద్ ఫరూక్ షూబ్లీ

## తెదేపా నేత భార్గవ్ రామ్ జన్మదిన సందర్భంగా అనాధలకు దుప్పట్లు పంపిణీ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ తాలూకా టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం భూమా కుటుంబ అభిమాని మద్దలపల్లి చక్రవర్తి (చక్రి) వృద్ధులకు, అనాథ చిన్నారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని అనాథాశ్రమాల్లోని నిరాశ్రయులకు, చిన్నారులకు దాదాపు 100 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ అభిమానులకు భూమా అంటే ధీమా అని నేడు భార్గవ్ అంటే భరోసా అని అభిమానుల నమ్మకం అన్నారు. మా నేత భార్గవ్ రామ్ నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యంతో ఆనందంతో ఉండాలని ఆయన అభిమానుల తరఫున మనసారా కోరుకుంటున్నామన్నారు.

## వైసీపీ సంస్థాగత నిర్మాణంలో కార్యకర్తలే క్రియాశీలకం

**– శిల్పా భువనేశ్వర్ రెడ్డి**



సమావేశంలో పాల్గొన్న శిల్పా భువనేశ్వర్ రెడ్డి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త క్రియాశీలక పాత్ర పోషించాల్సిం దేనని గ్రామ స్థాయి కమిటీలు పార్టీకి పునాదులు అని ఆ పార్టీ నేత శిల్పా భువనేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న కమిటీలలో భాగంగా మండల పరిధిలోని కడమలకాల్వ, వెంగల్‌రెడ్డిపేట, బి.కోదూరు గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిల్పా భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న కార్యకర్తల ఆలోచనలే పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేస్తాయని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని శిల్పా భువనేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కమిటీలు భవిష్యత్తులో అత్యంత కీలకంగా మారబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు రాగాల రమణ, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, రాగాల బాబులు, యేసురత్నం, మాజీ ఎంపీటీసీ భాస్కర్, ఆముదకల్లు మహబూబ్‌బాషా, బి.కోదూరు బాబుల్‌రెడ్డి, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి పనులు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు గ్రామ సమీపంలో రూ8 కోట్లు రూపాయలతోనిర్మిస్తున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే 140మీటర్ల పోడవున బ్రిడ్జికి ఇరువైపుల సిమెంట్ ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని. సంబంధిత ఇంజనీర్ రఫీక్ శనివారం విలేకరులకు తెలిపారు. అలాగే కేవలం రోడ్లు మాత్రమే వేయాల్సి ఉందని ఈ పనులు కూడా రెండు మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు.

## గూడ్స్ రైలు తగిలి వ్యక్తి దుర్మరణం



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మారెళ్ళ కురువ మంకీ సునీల్ కుమార్(36) శనివారం రైలు గూడ్స్ తగిలి దుర్మరణం చెందారు.మారెళ్ళ కురువ మంకీ సునీల్ కుమార్ తుగ్గలి సమీపంలోనే ఆవులదొడ్డి మోరి వద్ద రైల్వే ట్రాక్ పై వెళుతుండగా వెనకనుంచి గూడ్స్ వచ్చి తగలడంతో దుర్మరణం చెందారు. మరణించిన సునీల్ కుమార్ కు భార్య సోమేశ్వరి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయంపై రైల్వే గూడ్స్ పైలెట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డోన్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సార్.. నన్ను పట్టించుకోరా..!



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వేసవి కాలం సమీపిస్తోంది. ప్రజల యొక్క దాహార్తిని తీర్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి బోర్లు వేస్తుంది. అయితే ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు నిర్లక్ష్యమో లేకగ్రామ పంచాయతీ సర్పంచ్.పంచాయతీ అభివృద్ధిఅధికారి నిర్లక్ష్యం ఏమో కాని మరమ్మతులు నోచుకోక నెలలు గడుస్తున్నా నన్నుమాత్రం ఏఒక్కరు పట్టించుకోవడం లేదు. సార్..మీరైన నన్ను పట్టించుకొని మరమ్మతు చేస్తే పదిమందికి దాహం తీరుస్తాను అని పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీకాలనిలోని 6వ వార్డులోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఉన్న చేతిపంపుబోరు అంటుందట.చేతిపంపుబోరు చెడిపోయి నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఏ ఒక్కరు పట్టించు కోక పోవడం వలన నిరుపయోగంగా మారిందని స్థానికులు చెప్పుతున్నారు. ఈ కాలనీలో సుమారుగా 200కుటుంబాలు ఉన్నట్లు సమాచారం. దీంతో కాలనీ వాసులు నీటికోసం పడరాని పాట్లు పడుతున్నామని ఈ కాలనీ వాసులు చెప్పారు. ఇప్పటికైన ఆర్. డబ్ల్యూ ఎస్. అధికారులు స్పందించి చెడిపోయిన చేతి పంపు బోరు కు మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## విద్యుత్ దీపాల విషయంలో అధికారులను బెదిరించడం తగదు - టిడిపి

**-టిడిపి పార్టీపై వైసిపి ఓర్వలేక విమర్శలు**



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** విద్యుత్ దీపాల విషయంలో అధికారులను నగర పంచాయతీ ఛైర్మెన్ సిహెచ్ చలం రెడ్డి బెదిరించడం సరికాదని టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి ,మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,నాయకులు భీమేశ్వర రెడ్డి ,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు.శనివారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని సంజీవనగర్ కాలనిలో కౌన్సిలర్ అంజి కాలనీ ప్రజలు రాత్రి పూట ఇబ్బందులకుగురిఅవుతున్నారనివిద్యుత్ సమస్య, వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు కమిషనర్ ను,విద్యుత్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తే ఛైర్మెన్ చలం రెడ్డి వైసిపి పార్టీ చేసిందని ప్రజలను నమ్మించడానికి కాలనికి వెళ్లి అధికారులను బెదిరించడం సరికాదని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతే ఇంట్లో కూర్చోవాలని అన్నారు. ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సహకారంతో ఎస్సి,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు,15 ఫైనాన్స్ నిధులు, ప్రత్యేక నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత వైసిపి పార్టీ ఎస్సి, ఎస్టీ కాలనీలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. అభివృద్ధి చేసివుంటే వైసిపి పార్టీ ఎందుకు ఒడిపోయిందని అన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ కె.రాం గోపాల్ మాట్లాడుతూ గత మూడేళ్ళ నుండి మా వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువల లేక ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని ప్రతి కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ ఎందుకు అభివృద్ధి చేయలేదని అన్నారు.13వ వార్డు దుర్గాపేట కాలనిలో వేసవి కాలంలో ప్రజలకు నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు గురిఅవుతున్నారని చెప్పిన పట్టించుకోలేదని అన్నారు. ప్రజల్లో టిడిపి పార్టీకి మంచి పేరు వస్తుందని ఓర్వలేక వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలు వైసిపి పార్టీని నమ్మరని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు బుగ్గన ప్రభాకర్ రెడ్డి, ఎస్సి సెల్ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రూబెన్, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీ ఆదివారం ను సెలవు దినంగా ప్రకటించండి: ఏపీటీఎఫ్ డిమాండ్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 25వ తేదీ ఆదివారంను సెలవు దినముగా ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ సభ్యులు కె. సాంబశివుడు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరిగి శ్రీనివాసులు, అదనపు కార్యదర్శి మల్లెల పుల్లయ్య నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డిని డిమాండ్ చేశారు. శనివారం వారు జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి సమస్యలతో కూడిన మెమోరాండంను సమర్పించడంజరిగినది.అనంతరం వారు మాట్లాడుతూ గతంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డిసిఇబి) జిల్లా స్థాయిలో 220 పని దినాలు ఉండే విధంగా అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించేవారని, ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ఎస్సీఈఆర్టీ వారు అన్ని జిల్లాలకు 233 పని దినాలను నిర్దేశిస్తూ 2025 - 26 అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించారని వారు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నంద్యాల జిల్లాలో పాఠశాలలకు రెండు రోజులు, అలాగే అధిక వర్షాల కారణంగా మూడు రోజులు పాఠశాలలకు సెలవు దినాలుగా ఇచ్చారని వారు తెలిపారు. వాటికి కాంపెన్సేటరీగా నవంబర్, డిసెంబర్, ఫిబ్రవరి, మార్చి నెలల్లో రెండవ శనివారము, జనవరి 25వ తేదీ ఆదివారం పని దినాలుగా నిర్దేశిస్తూ నంద్యాల జిల్లా డీఈవో ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులు నవంబర్, డిసెంబర్ నెలల్లో రెండవ శనివారం పని చేశారని వారు పేర్కొన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరం పని దినాలు 220 రోజుల కంటే ఎక్కువగా ఉన్నాయి కాబట్టి జనవరి 25 ఆదివారం ,ఫిబ్రవరి మార్చి నెలల్లో రెండవ శనివారం సెలవు దినాలుగా ప్రకటించాలని వారు జిల్లా విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేశారు. అలాగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అమలు చేస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం మరియు ఇతర సెలవు దినాల్లో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు సెలవు రోజుల్లో పనిచేసినందుకు గాను కాంపెన్సేటరి క్యాజువల్ లీవ్స్ (సీసీఎల్) ను మంజూరు చేయాలని వారు డీఈవో ను కోరారు. డీఈవోను కలిసిన వారిలో సిరివెళ్ల మండల శాఖ ప్రధాన కార్యదర్శి జల్లు హరికుమార్, కో వెలకుంట్ల మండల శాఖ అధ్యక్షుడు ఎం. ఖలీల్ అహ్మద్, గడివేముల మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొద్దిపాటి మెలకువలు పాటిస్తే.. మామిడి సాగులో అధిక దిగుబడులు

**- పూతను కాపాడుకునేందుకు రైతులు తగు చర్యలు తీసుకోవాలి**

**- హార్టికల్చర్ అధికారి చందన**



హార్టికల్చర్ అధికారి చందన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మామిడి తోటలు సాగు చేసే రైతులు కొద్దిపాటి మెలకువలు పాటించడం వల్ల అధిక దిగుబడి సాధించి లాభాలు పొందవచ్చని హార్టికల్చర్ అధికారి చందన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలు, ఉష్ణోగ్రతల్లో, వాతావరణంలో మార్పుల కారణంగా మామిడిలో పూత కాస్త ఆలస్యం వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఆలస్యంగా వచ్చినప్పటికి కొన్ని చోట్ల సరైన జాగ్రత్తలు పాటించకపోతే పూత నల్లబడి రాలిపోయే ప్రమాదం ఉందన్నారు. మామిడి రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే మామిడి సాగులో ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. మామిడి రైతులు పూత ఆలస్యమైతే పూమొగ్గలను ఉత్తేజపరిచేందుకు సూక్ష్మ పోషకాలైన బోరాక్స్ పొడిని లీటర్ నీటికి 2గ్రాములు కలిపి పూత మొగ్గలు బయటకు రాకముందే పిచికారి చేయాలన్నారు. దీని వల్ల పూత రావడంతో పాటు రాలకుండా దోహదపడుతుందన్నారు. అలాగే 13-0-45ను లీటర్ నీటికి 5 గ్రాములు ఫార్ముల 4ను పిచికారి చేస్తే మిగిలిన పూత బయటకు వస్తుందన్నారు. పూత రాలుతుంటే నీటిలో కరిగేగంధకాన్ని 5 ఎంఎల్ 20 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పూత, పిందె దశలో పొగమంచు, అధిక తేమ, ఆకుపచ్చ తెగులు, పూత మాడు, నల్లమచ్చ వంటివి ఎక్కువగా వస్తే నీటిలో కరిగే గంధకాన్ని 3 గ్రాములను లీటరు నీటికి కలిపి పూతకు ముందు, తర్వాత పిచికారి చేయాలన్నారు. తేనెమంచు పురుగులు, తామర పురుగులు ఎక్కువగా ఉంటే బుప్రొజిన్ 1.65ఎంల్ లీటర్ నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. నీటి యాజమాన్య పద్ధతులు, ఎరువులు పూత వచ్చిన తర్వాత డ్రిప్ ద్వారా లేతలికగా నీటిని అందిస్తు నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలన్నారు. యూరి యా అర కేజి, పోటాష్ పావుకేజి చెట్టుకు వేసుకుంటే కాయ ఎదుగుదల బాగుంటుందన్నారు.పిందె దశలో మామిడి పండ్లకు కవర్లు తొడగడం ద్వారా మంచి నాణ్యత, ధర లభిస్తుందని అన్నారు.పండ్ల కోత సమయం లో ఈగ చాల నష్టం చేస్తుందని ఈగల నివారణకు లింగాకర్షక బుట్టలను ఎకరాకు 8-10వా దాలన్నారు. పండ్ల కవర్లకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ. 25వేలు సబ్సిడీ అందిస్తుం దని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్‌కు తరలించేందుకు వాడే ట్రేలకు సబ్సిడీతో రూ. 120కి అందించడం జరుగుతుందన్నారు. పూత ఆలస్యమైందని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని కొద్దిపాటి మెలకువలు పాటిస్తే మామిడిలో అధికా లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు.

## నేడు సైరా నరసింహారెడ్డి నాటక ప్రదర్శన

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో నేడు సైరా నరసింహారెడ్డి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు చరిత్రను పద్యనాటక రూపంలో ప్రదర్శిస్తున్నట్లు అధ్యక్షులు పత్తి ఓబులయ్య శనివారం తెలిపారు. ఆదివారం సాయంత్రం 6గంటలకు నాటక ప్రదర్శన ప్రారంభం అవుతుందన్నారు. అలాగే ఉదయం తెలుగు కళ్లం ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి సందర్భంగా కవి సమ్మేళనం ఉంటుందన్నారు. ఎన్‌టి రామారావు వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ స్థాయి ఏకపాత్ర పోటీలు ఉదయం 10గంటలకు కళాక్షేత్రంలో ప్రారంభమవుతాయని వెల్లడించారు.

సూర్య



# దేవస్థానం పునరుద్ధరణతో ఆధ్యాత్మిక పెరుగుతుంది

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ఆలయాలు, దేవస్థానాలు మన సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలనీ వాటిని మనం ఎంతగా రక్షించుకుంటామో అంతలా మన సాంప్రదాయాలను మనం కాపాడుకున్న వారమౌతామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూరుగల గ్రామంలో కొలువైన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం పురుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం రూ.80లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధుల ద్వారా ఆలయానికి అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు


ఎమ్మెల్యే కోట్లను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామ ప్రజలు

భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు. దేవస్థానం పునరుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకు కృషి చేసిన డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డిని శనివారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బూరుగల గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ప్రత్యేకంగా, మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గ్రామంలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయ పునురుద్ధరణతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహకరంగా మారడంతో పాటు భక్తుల సంఖ్య పెరుగుతుందని, దీనిద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రపల్లె లక్ష్మినారాయణయాదవ్, బూరుగల పురుషోత్తంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు


నీటిశుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కమీషనర్


అధికారులతో మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్‌ :** రానున్న వేసవి కాలంలో నగరంలో ఎలాంటి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అశోక్‌నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిశుద్ధి ప్రక్రియలో ఉపయోగించే ఫెర్రిస్ ఆలమ్, లిక్విడ్ క్లోరిన్, గ్యాస్ సిలిండర్ల వినియోగంపై పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. శుద్ధి కేంద్రంలోని ఎలక్ట్రికల్ మీటర్లు, స్క్రాబ్ యూనిట్‌ను పరిశీలించి, భద్రతా పరంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ నిల్వ పట్టికలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించి ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో తాగునీటి సరఫరా వ్యవస్థపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. లీకేజీలు, సరఫరా సమయం అంశాలపై పూర్తి స్థాయి పర్యవేక్షణ పెట్టాలన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో 0.15టీఎంసి, సుంకేసుల ప్రాజెక్టులో 1.2టీఎంసి నీటి నిల్వలపై ఎప్పటికప్పుడు జలవనరుల శాఖతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టులో 1టీఎంసి నీటిని నిల్వ చేసుకునేలా జలవనరుల శాఖ అధికారులతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఇంచార్జి కేశవ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్లు లేకపోతే తీవ్ర ఇబ్బందులు

**-మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**

**పాములపాడు, మేజర్ న్యూస్:** పాములపాడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి--340సి వద్ద చెలిమిళ్ళ రహదారికి వెళ్లే అండర్‌పాస్ వంతెన సమీపంలో రోడ్డుకు ఇరు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిమాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వెంటనే సర్వీస్ రోడ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యపై కేంద్ర స్థాయి నుంచి జిల్లా యంత్రాంగం వరకు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు పరిశీలించారు. నేషనల్‌హైవేబ్రిడ్జిఇంజనీర్‌రాముడు, తహసీల్దార్ సుభద్రమ్మలు అక్కడికి చేరుకుని మాజీ ఎమ్మెల్యేతో చర్చించారు. సర్వీస్‌రోడ్డునిర్మాణానికి అవసరమైన భూమి సేకరణపై అధికారులు భూ యజమానులతో మాట్లాడారు. రైతుల విజ్ఞప్తి మేరకు భూమి సేకరణకు సెంటుకు రూ.1.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించేలా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాలని తహసీల్దార్‌ను మాజీ ఎమ్మెల్యే కోరారు. సర్వీస్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి కొత్తపల్లి, పాములపాడు మండల ప్రజల రాకపోకల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ రహదారి నిర్మా



ణంలో నాణ్యత ప్రమాణాలను పూర్తిగా పాటించలేదని, నాసిరకం పనులు జరిగాయని ఆరోపించారు. 2009 వరదల సమయంలో వచ్చినట్టుగా భారీగా నీటి ప్రవాహం వస్తే ఈ రహదారి నిలవదన్న ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజల భద్రత దృష్ట్యా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై అవసరమైతే పోరాటానికి కూడా సిద్ధమని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కోట్ల నాగేశ్వరరెడ్డి, సర్పంచులు లింగాల మల్లేశ్వరరెడ్డి, చెలిమిళ్ళ కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, వైసీపీ నాయకులు నారాయణ రెడ్డి, గోపాల్, సీపీఎం నాయకులు వెంకటేశ్వరరావు, సోమన్నతో పాటు పలువురు రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన రాతి దూలం లాగుడు పోటీలు

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోనే ఉప్పర్లపల్లె గ్రామంలో మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా శనివారం రసవత్తంగా రాతి దూలంలాగుడు పోటీలుజరిగాయి. ఈ పోటీలను జిల్లా గ్రంథాలయ చైర్మన్‌తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సర్పంచ్‌ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్, మాజీ సర్పంచ్‌లుబిసి వెంకటస్వామి, శ్రీనివాస్ గౌడు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాలి స్వామి ఉరుసుకు వచ్చిన భక్తులకు, బంధువులకు వినోదం కలిగించేందుకు రాతిదూలంపోటీలనుగ్రామస్తులునిర్వహించడంఅభినందనీయమన్నా రు. ఈ పోటీలో విజేతలైన వృషభయజమానులకు మెదటి బహుమతి రూ 50 వేలు రాముల బ్రదర్స్, రెండవ బహుమతి రూ. 40 వేలు షేక్ మౌలాలి బ్రదర్స్, మూడవ బహుమతి రూ. 20వేలుఆర్. లక్ష్మి నాయక్ బాట తాండ, నాల్గువ బహుమతి రూ 10 వేలు, ఎలగాని దేవేంద్ర, ఐదవ బహుమతి రూ 5 వేలు, పుల్లా లక్ష్మిదేవమ్మ లు బహుమతులు అందజేశారు. అలాగే యాంకర్‌కు రూ. 10 వేలు కె. ఆదినారాయణ, కె. మల్లిఖార్జున లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా ధర్మకర్తలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర్, ఉపసర్పంచ్ రామాంజనేయులు, పోస్ట్మాస్టర్ అప్పా వేణు గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, వైసిపి నాయకులు సత్యనారాయణ, టిడిపి నాయకులు నీలా ప్రసాదు, నీలా మనోహర్, ఈశ్వరయ్య,అప్పా జగన్మోహన్ వీఆర్ఏలు రమేష్, వేణు పాల్గొన్నారు.


రాతి దూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర

# బాచేపల్లిలో పూజలు అందుకున్న ఉత్సవ పల్లకి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహెూబిలం లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాల సందర్భంగా అహెూబిలం నుంచి బాచేపల్లి చేరుకున్న ఉత్సవ పల్లకికి గ్రామ పెద్దలు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలు ఉత్సవ పల్లకిలో కొలువై ఉన్న జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాదవరద స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ పల్లకి కొండంపల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజలు పూజలు నిర్వహించారు.


పూజలు అందుకుంటున్న అహెూబులేశుడు

# శ్రీ యోగి వేమన జయంతిని అధికారికంగా నిర్వహించాలి



జెసికి వినతిపత్రం అందచేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రజా కవి, సహజ కవి, తాత్వికుడు శ్రీ యోగి వేమన జయంతిని కర్నూలు జిల్లాలో అధికారికంగా నిర్వహించాలని ఏపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డిలు అన్నారు. శనివారం ఏపి రెడ్డి సంక్షేమ సంఘం బృందం జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ యోగి వేమన జయంతిని ఈ నెల 19న అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జీఓ విడుదల చేసిందన్నారు. అందుకనుగుణంగా జిల్లాలో కూడా అధికారికంగా, ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జెసిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు ధారా హరినాథ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మంచాల ఇంద్రసేన రెడ్డి, సురేష్ రెడ్డి, లోకా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డిలు పాల్గొన్నారు.

# కూలీలకు జీవనోపాధికై ఉపాధి హామీ పనులు కల్పించాలి

**ఏపీవోను ఆదేశించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్**

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** అన్ని గ్రామాల లో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు వారికి జీవనోపాధికై ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ అన్నారు. శనివారం ఏ పీ ఓరామకృష్ణ, ఈసీ రాజశేఖర్ ,టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే కె శ్యామ్ కుమార్ ను కలిసిశాలువాపూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఒక్క కూలి జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళకూడదు అని తెలిపారు. గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని ఆయన తెలిపారు. కూలీలకు పనులు కల్పించేందుకు అవసరమైన పనులను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ ఎంకప్ప ,సి ఓ వీరేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు సతీష్ చౌదరి, రామనాథ్ రవి కుమార్, టిడిపి నాయకులు చెన్నంపల్లి కోటేష్ గౌడు, రామయ్య, అక్బర్, బలరాముడు, గిరి గేట్ల బోలా భీమాలింగ, బోలా మల్లికార్జున, బోలా రవి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ను కలిసిన ఏపీవో రామకృష్ణ

# మండలంలో పశుఆరోగ్య వైద్యశిబిరాలు ఏర్పాటు


పశు వైద్యాధికారిణి శృతికీర్తి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో పశు వైద్య శిబిరాలను19నుండి 31వరకు ఏర్పాటు చేస్తున్నామని మండల పశువైద్యాధికారిణి శృతికీర్తి తెలిపారు. ఈవైద్యశిబిరాలను ఈనెల19నుండి 31వరకు నిర్వహిస్తామని అందులో భాగంగా 19న పోలకల్, బెళగల్. 20న కొత్తకోట, చింతామానిపల్లె. 21న బ్రాహ్మణదొడ్డి,కంబదహాల్. 22నకే. సింగవరం,సంగాల. 23న మారందొడ్డి, తిమ్మందొడ్డి. 24న ఈర్లదిన్నే, 26నబూరందొడ్డి,27నగొల్లలదొడ్డి,యనగండ్ల. 28నపలుకు దొడ్డి,29న గుండ్రేవుల, కొండాపురం గ్రామాలలో పశు వైద్యాధికారులు డా,, రిచర్డ్, శృతికీర్తిల ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరాలు నిర్వహించి పశువులకు నట్టాల మందులు,జీవాలకు బొబ్బ సూదిటీకాలు వేయబడునని ఈపశువైద్య శిబిరాలను మండలంలోని పశుయజమానులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారిణి శృతికీర్తి సూచించారు.

# విద్యుత్ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

**డోన్ డివిజన్ విద్యుత్‌శాఖ ఈఈ కమలాకర్‌రావు**

**డోన్,మేజర్‌న్యూస్‌:** 2026-2027సంవత్సరానికిగాను విద్యుత్ ఛార్జీలపెంపుపై ఆంధ్రప్రదేశ్ నియంత్రణ విద్యుత్ మండలి(ఏపి ఈఆర్‌సి) వారు ఈనెల 20వ తేది నుండి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరిస్తున్నట్లు డోన్ డివిజన్ విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకంరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదిన ఏపి ఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం నందు 22, 23వ తేదిలలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం, 27వ తేదిన కర్నూలు నగరంలోని ఏపి ఏఈఆర్‌సి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వచ్చి వారి సలహాలను డోన్ డివిజన్ కార్యాలయం నందు ఉదయం 10:30 గంటల నుండి మద్యాహ్నం 1:00 గంట వరకు మరియు మద్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగతుందని, కావున విద్యుత్ వినియోగదారులు వచ్చి వారి సలహాలను తెలియజేయాలని కోరారు.

## గోవింద నామ స్మరణతో మారుమ్రోగిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రుద్రవరం సమీపంలోని వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోశనివారం భక్తులతో కిటకిటలాడింది. పవిత్రమైన శనివారం కావడంతో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తండోపతండాలుగా తరలివచ్చారు. స్వామివారిని వివిధ రకాల సుగంధ పుష్పాలతో, పట్టు వస్త్రాలతో నేత్రపర్వంగా అలంకరించారు. ఈ విశేష అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ఆలయ ప్రాంగణమంతా భక్తుల "గోవిందా.. గోవిందా.." నామస్మరణతో మారుమోగింది. రుద్రవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు క్యూ లైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ జరిగింది. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఇన్సైడ్ ఫ్యామిలీ సర్వే త్వరగా పూర్తి చేయాలి.. ఎంపీడీవో



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండలంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు ఎర్రగుడూరు, పాములపాడు, సచివాలయాల పరిధిలోని నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రయోజనాలు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు ఎంపీడీవో వెంట డిప్యూటీ ఎంపీడీవో తిరుపాలు ఉన్నారు

## శ్రీ మఠంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



మఠం ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

**మంత్రాలయం టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు క్రాంతి నాయుడు శనివారం సాయంత్రం మంత్రాలయం విచ్చేశారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వీరికి మఠం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. ఈయనతోపాటు ఏపి వాల్మీకి బోయ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సూగూరు నరసింహా ఉన్నారు.

## రేపు కాశీవిశ్వేశ్వరస్వామి కళ్యాణం



పూజలు అందుకుంటున్న కాశీనీలంరేశ్వరస్వామి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల లోని వీవర్స్ కాలనీ లోని కాశీ నీలకంఠేశ్వరస్వామి దేవాలయం నందు రేపు(సోమవారం) మాఘమాసం శుక్ల పాడ్యమిన పార్వతీ, కాశీనీలకం ఠేశ్వరస్వామికి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పన్నెండవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9గంటలకు నవ గ్రహపూజ, నిర్మలాభిషేకం, 10 గంటకు పంచామృతిభిషేకం, అలంకరణ, మధ్యహన్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణం, అనంతరం పల్లకోత్సవం, 1గంటకు అన్నదాన కార్యక్రవ ణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హజరైస్వామి వారి కృపకు పార్డులు కావాలని కోరారు.

### మండల స్థాయిలో కార్యాచరణాత్మక వ్యవసాయ ప్రణాళికలు అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా మండల స్థాయిలో కార్యాచరణ వ్యవసాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ క్రాప్ బుకింగ్, రైతు సేవా కేంద్రాల యాక్షన్ ప్రణాళిక తదితర అంశాలపై వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో, మండల వ్యవసాయ శాఖ అధికారులతో, రైతు సేవ కేంద్రం అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఉల్లి, పత్తి పంటల సేకరణలో ఎదురైన సాంకేతిక మరియు ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రాబోయే కందులు, శనగలు, మిర్చి పంటల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు... పంట సేకరణ ప్రక్రియలో రైతులు ఇబ్బంది పడకుండా, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడడమే తన ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.. రైతులు సాగు ప్రారంభం చేసినప్పటి నుండి పంట మార్కెటింగ్ వరకు ఎదుర్కొనే ప్రతి అంశాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి సమస్యలకు ముందస్తు పరిష్కారాలతో కూడిన స్పష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.. రైతు సేవా కేంద్రాల ద్వారా అమలు చేయాల్సిన ప్రణాళిక గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు... రైతు సేవా కేంద్రాల స్థాయిలో ఉండే అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్ వారి పరిధిలో అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు బాధ్యత వహించాలన్నారు...ఈ--క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# కుందూ నదిలో పడి వృద్ధురాలు మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నర్సిపల్లె గ్రామానికి చెందిన ఉప్పరి గుర్రమ్మ (62) అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు కుందూ నదిలో పడి చనిపోయినట్లు హె డ్ కానిస్టేబుల్ నూర్ అహమ్మద్ తెలిపారు. మృతురాలి కుమారుడు శివ చెంచయ్య తెలిపిన వివరాల మేరకు గుర్రమ్మ ప్రతి రోజు నది ఒడ్డున ఉన్న పొలం గట్టు మీద పశువుల మేత తీసుకొచ్చేదని తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 3:30 గంటల సమయంలో గడ్డి కోసేందుకు గుర్రమ్మ వెళ్లినట్లు తెలిపారు. అయితే చీకటి పడుతున్నా ఇంటికి రాకపోవడంతో అక్కడికి వెళ్లి చూడగా ఆమె కనిపించలేదు. ఈ సమాచారం అందుకున్న శివ చెంచయ్య గుర్రమ్మ పొరపాటున నదిలో పడివుంటుందనే అనుమానంతో నది వెంట వెతుకుతూ వెళ్లగా కాకరవాడ, పెద్దెమ్మనూరు మధ్యలో గుర్రమ్మ మృతదేహం కనిపించిందని తెలిపారు. ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో పడి ఊపిరి ఆడక చనిపోయుంటుందని అన్నారు. కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో జస్టిస్ పూజలు



సుబ్బయ్య దంపతులుకు జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మద్రాస్ రాష్ట్ర వినియోగదారుల పరిష్కార కమీషన్ చైర్మెన్ (రిటైర్డ్ జడ్జి) సుబ్బయ్య దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈఓ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు శాంతారామ్‌భట్ ఆశ్వీరదించి తీర్థప్రసాదాలు అందజేయగా అధికారులు జ్ఞాపికతో, శేషవస్త్రంతో సత్కరించారు. వీరి వెంట ఏఈఓ మధు, తదిత రులు ఉన్నారు.

# డోన్ ఎంవిఐ క్రాంతికుమార్‌కు సన్మానం




**డోన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రోడ్డు పన్ను చెల్లించకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా తిరుగుతున్న బస్సులు, లారీలు, కార్లు వంటి వాటిని తనిఖీల ద్వారా పట్టుకొని వాటికి సంబందించిన జరిమానాలు విధిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్న డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్ ప్రతి ఒక్కరికి ఆదర్శమని వినియోగదారుల రక్షణ చట్టం అధ్యక్షులు ఏఈ.నాగరాజు అన్నారు. స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలలో భాగంగా శనివారం డోన్ మోటర్ వెహికల్‌ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్‌ను వినియోగదారుల రక్షణ చట్టం అధ్యక్షులు ఏఈ.నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కులు, పరిరక్షణపై ముద్రించిన కరపత్రాలను 2019 వినియోగదారుల రక్షణ చట్టం పుస్తకాలను, కరపత్రాలను డోన్ ఎంవిఓ టి.క్రాంతికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించి, అనంతరం డోన్ తాలుకా వినియోగదారుల రక్షణ చట్టం అధ్యక్షుడు ఏఈ.నాగరాజు ఆద్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం సభ్యులు డోన్ మండల, పట్టణ గోసానిపల్లె తెలుగు రాంబాబు, ఏసుపాదం, వెల్దుర్తి కాల్వ ఓంనారాయణ, ప్యాపిలి రమేష్, హోంగార్డు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ను స్మార్ట్ సిటీ గా రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**కర్నూలు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు ను స్మార్ట్ సిటీ గా రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిఅధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కర్నూలు స్మార్ట్ సిటీకి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాజ విహార్, బళ్లారి చౌరస్తా దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణాలకు, చెన్నై – సూరత్ ఎక్స్ప్రెస్ వే తో నగరానికి బైపాస్ తో అనుసంధానం కు చెందిన సర్వేలను పూర్తి స్థాయి లో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగ కర్నూలు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంపై అధికారులతో సమీక్షించారు.వెంకటరమణ కాలనీకి 24 గంటల నీటి సరఫరాకు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు, నీటి సరఫరా, పైప్లైన్‌ల ఏర్పాటు,కర్నూలునగరంలో ప్రవహిస్తున్న తుంగభద్రానది, హంద్రీనది, కేసీ కాలువల సుందరీకరణ పనులపై అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డు విస్తరణ అంశాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , ఎస్.ఇ. రమణమూర్తి , ఇ.ఇ. మనోహర్ రెడ్డి , ఆర్ అండ్ బి డిఇ ఫణి రామ్ , టిపిఓ అంజాద్ భాష , కేఎంసి డెవలప్మెంట్ డైరెక్టర్ లు క్షత్ర పతి రెడ్డి , సందీప్ కుమార్ ,సాయిామ్ , నేషనల్ హైవే ఇంజనీర్లు శ్రీనివాసులు , వరుణ్ పాల్గొన్నారు.

# 20న మండల సర్వసభ్య సమావేశం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. శనివారం ఎంపీడీవో మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన జరుగుతుంద న్నారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

సూర్య



# దళితులపై దాడులు హత్యలు ఆపాలి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైసీపీ నేతలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వం దళితులపై దాడులు, హత్యా రాజకీయాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఆపాలని లేకపోతే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని నంద్యాల వైయస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు రవికుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆదేశాల మేరకు పట్టణంలోని బొమ్మలసత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై తదాడులను కొనసాగిస్తున్నారని ఇప్పటికి ముగ్గురిని హత్య చేయడం దారుణమైన చర్యలని ఈ రాజకీయ హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వ కార్యకర్తలు మందా సాల్మన్ అనే దళితున్ని హత్య గావించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. దళితులపై దాడులు చేస్తే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ అజాద్, వైసీపీ జిల్లా కార్యదర్శి బాషా, కౌన్సిలర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ వర్ధంతి

◆ ఎన్టీఆర్ చిత్రపటాలను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** : తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం నంద్యాలలో ఘనంగా చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టీడీపి కార్యాలయంలో జిల్లా టీడీపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఉర్దూ అకాడమి చైర్మన్ తదితరులతో కలిసి మంత్రి ఎన్టీఆర్ చిత్ర పటాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు. విలువలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ పాలన సాగిందని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు నేటికి ఆదర్శ ప్రాయమన్నారు. జనవరి 18న నిర్వహిస్తున్న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి, సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.


# రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** : కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సూచనలతో జిల్లాలో ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు పోలీసులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడుపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాహనదారులు లైసెన్సులు, ధృవపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. బైక్ నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

# టీబీ కెనాల్లో మృతదేహం



**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి** ఎమ్మిగనూరు శివారులో ప్రవహిస్తున్న తుంగభద్ర దిగువ కాలువలో మృతదేహం నీళ్లలో తేలాడుతూ వెళ్తొంది.. శనివారం ఈ దృశ్యం కనిపించడంతో తుంగభద్ర దిగువకాలువ వెంట ఉన్న పరిసర గ్రామాల వారు చూస్తూ కూడా మృతదేహన్ని కిందకు తోసి పంపుతున్నారు అనేది మాత్రం స్పష్టం అవుతుంది. జాతీయ రహదారి 167కు దగ్గరలో కాలువలో స్నానాలు, బట్టలు ఉతుక్కునే వారు తేలాడి వస్తున్న శవాన్ని చూసి భయభ్రాంతులకు గురి అయ్యారు.ఎక్కడి నుండి వచ్చిన శవమో గాని గుర్తుకు దొరకలేదు అని తెలుస్తుంది. మృతదేహంపై దెబ్బలు ఉన్నట్లు మాత్రం తెలుస్తుంది. మృతదేహం గురించి ఎమ్మిగనూరు రూరల్ పోలీసులకు వివరణ కోరగా వారికి సమాచారం అందిన మాట వాస్తవం అని అయితే శవం ఆనవాలు కనిపించలేదు అన్నారు. మృతుడి వంటిపై చిలుకపచ్చ అంగీ, తెల్ల బనియన్, నీలం రంగులో డ్రాయర్ ఉన్నాయి. అయితే మృతదేహం గుర్తు పట్టలేని విధంగా మొాడెం , తల అగుపించడంలేదు. దీనిని బట్టి దిగువ కాలువలో వారం రోజులుగా శవం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలి



అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం నాయకులు

పత్తికొండ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్లను వెంటనే నియమించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో ఆరు సచివాలయాలు ఉన్నాయని, కేవలం మూడు సచివాలయాల్లో కేవలం మాత్రమే డిజిటల్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారని, మిగతా సచివాలయాల్లో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పనుల నిమిత్తం సచివాలయాలకు వెళ్తే డిజిటల్ అసిస్టెంట్లు లేక పనులు ఆగిపోతున్నాయన్నారు. మండలంలో సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం సచివాలయ డెవలప్‌మెంట్ అధికారి సంజప్ప, సీనియర్ అసిస్టెంట్ మేరీ, ప్రమీలకు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండలకమిటీ సభ్యులు, ఆటో వర్కర్స్ నాయకులు కాశీనాథ్, ఎద్దుల గోవిందరెడ్డి, తిమ్మప్ప, నాగేష్ , తదితరులు పాల్గొన్నారు.


# మెదడువాపు వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** : మెదడువాపు వ్యాధితో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న యువతి కుటుంబానికి సలీం నగర్ పీస్ ఫౌండేషన్ కమిటి మానవతా ధృక్పదంతో రూ.45 వేలు ఆర్థిక సాయం అందజేసింది. సలీం నగర్‌కు చెందిన బిటెక్ చదువుతున్న ఓ యువతికి ఇటీవల తీవ్రమైన జ్వరం రావడంతో మెదడులో రక్తకనతి ఏర్పడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ప్రభుత్వాసుపత్రిలో తగిన చికిత్స అందకపోవడంతో నంద్యాల, కర్నూలు పట్టణాల్లో కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుంది. యువతికి తండ్రి లేకపోవడంతో ఆర్థిక స్థితి దయనీయంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న సలీం నగర్ పీస్ ఫౌండేషన్ కమిటి సభ్యులు స్థానిక మసీదులు, దాతల సహకారంతో శనివారం ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు సమివుల్లా ఖాన్, కౌన్సిలర్ బాసిత్, ఉపాధ్యక్షులు నూర్ బాషా, సెక్రటరీ అబుల్లైస్, ట్రెజరర్ జావిద్, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త మృతదేహనికి నివాళులు



నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

**మంత్రాలయం టౌన్, మేజర్‌న్యూస్** : మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్ర నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త కురువ సిద్దు మాతృమూర్తి కురువ లక్ష్మీ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ టౌన్ ఇంచార్జీ వరదరాజులు, ఎంపిటీసీ వెంకటేష్, సొసైటి డైరెక్టర్ డిసి తిమ్మప్ప, మండల కార్యదర్శి కమ్మర నరసింహా, ఆర్.కె. రఘు, మేకల నరసింహా రాజు, కాశీం, రఘులు మృతదేహానికి పూలమాలలు వే సి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం టీడీపీ రాఘవేంద్రరెడ్డి రూ.5వేలు ఆదేశించగా, కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.

# అక్రమ ఎర్రమట్టి రవాణాను అడ్డుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎర్రమట్టి తవ్వకాలను అడ్డుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మహానంది, మేజర్‌న్యూస్** : మహానంది, శిరివెళ్ళ మండలాల సరిహద్దులో అక్రమ ఎర్రమట్టి రవాణా నిర్వహిస్తుండగా ఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డుకున్నారు. శనివారం టిప్పర్లతో రవాణా చేస్తుండగా రెండు మండలాల నాయకులు జి నరసింహులు, గూడపోగుల నరసింహులు, గద్దం ఈశ్వరయ్యలతో కలసి టిప్పర్లను, జెసిబిల తవ్వకాలను అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సంపదైన ఎర్రమట్టిని తవ్వుకువెళ్లే వారిపై అడ్డుకునే అధికారులు కరువయ్యారు. అధిక లోడుతో అతి వేగంగా గాజులపల్లె ప్రధాన రహదారిపై వెళ్తున్న ఏ శాఖకు సంబంధించిన అధికారి కూడా వాటికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు నిర్లక్ష్యం వీడి అడ్డుకట్ట వేయాలని వారు కోరారు.


# ఫేక్ లింకులపై అప్రమత్తంగా ఉండాలి

ప్యాపిలి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం సైబర్ మోసగాళ్ళు నూతన పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సాంకేతికంగా ప్రజలు, వ్యాపారస్తులు, రైతులు, విద్యార్థులు తదితరులను మోసం చేస్తూ ఫేక్ లింకులను పంపిస్తూ సొమ్మును దోచేస్తున్న ఫేక్ లింకులు, మెసేజ్‌ల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్యాపిలి ఎస్సై పి.నాగార్జున సూచించారు. పిఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మఒడి వంటి ప్రభుత్వ పథకాల పేరుతో ఫేక్ లింకులు, కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాట్సప్ గ్రూపులలో ఈ మధ్య నాకు రూ.5వేలు వచ్చాయి, నేను నకిలీ అనుకున్నాను, మీరూ ప్రయత్నించి చూడండి, అనంతరం మీరు పది మందికి ఈ లింకును ఫార్వర్డ్ చేయండి అంటూ లింకు ఎక్కువగా సెల్‌ఫోన్‌లలో తెలియక ఒకరినొకరు పంపించుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి ఫేక్ లింకులను పొరపాటున ఒక్కసారి నొక్కితే మీ ఖాతాలలోని డబ్బులు మొత్తం ఖాళీ అవుతాయన్నారు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే 1930ని సంప్రదించాలన్నారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- ❍ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025లో మహిళల 200 మీ. & 400 మీ. ఈవెంట్‌లో దీప్తి జివాంజి (తెలంగాణ) రెండు స్వర్ణ పతకాలు సాధించింది. అయితే ఇవి ఎక్కడ జరుగుతున్నాయి?
- **ఆస్ట్రేలియాలోని బ్రిస్బెన్**
- ❍ భారతదేశంలో మొట్టమొదటి సెమీ కండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియంను టెక్నాలజీ చీఫ్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (టి-చిప్) ఎక్కడ ప్రారంభించింది?
- **హైదరాబాద్**
- ❍ ఉద్యోగినులకు నెలసరి సెలవు తప్పనిసరి చేసిన తొలి రాష్ట్రం ఏది?
- **కర్ణాటక**
- ❍ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువశాస్త్ర, సాంకేతిక నిపుణులను ఆకర్షించేందుకు 2025 అక్టోబరు 01 నుండి కొత్త వీసా కేటగిరి 'కె వీసా' ను ప్రవేశపెట్టిన దేశం ఏది?
- **చైనా**
- ❍ భారతదేశపు మొట్టమొదటి ధరించగలిగే పేమెంట్ సిస్టమ్‌ను ప్రారంభించడానికి మ్యూజ్ వేరబుల్స్ సంస్థ నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అయితే దీన్ని రూపొందించినది ఎవరు?
- **ఐఐటి, మద్రాసు**
- ❍ "ఆమె సూర్యుడిని కబళించినది" - పుస్తకాన్ని ఇటీవల ఏ.పి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. కాగా ఆ పుస్తక రచయిత ఎవరు?
- **లక్ష్మీ ముగ్ధశ్వర్ పురి**
- ❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్)లో ఇటీవల సభ్యత్వం పొందిన దేశం ?
- **అర్మేనియా**
- ❍ రక్షణ రంగంలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు సంచార పంపిణీ సహకారానికి సంబంధించి భారత్ ఏ దేశం మధ్య ఇటీవల 3 కీలక ఒప్పందాలు కుదిరాయి?
- **ఆస్ట్రేలియా**
- ❍ నకలీ మద్యం అమ్మకాలను అరికట్టడానికి ఎక్సైజ్ సురక్ష యాప్‌ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
- **ఏ.పి.**
- ❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ నుండి అధికారికంగా గుర్తింపు పొందిన దేశంలోని తొలి డ్యుగాంగ్ కన్జర్వేషన్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉంది? - **తమిళనాడు**
- ❍ వన్డేల కోసం టీమ్ ఇండియాకు బిసిసిఐ కొత్త కెప్టెన్‌ను నియమించింది. రోహిత్ స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సారథి ఎవరు?
- **శుభమన్ గిల్**
- ❍ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో భారత్ 22 పతకాలు సాధించి 10వ స్థానంలో నిలిచింది. అయితే తొలి స్థానంలో ఉన్న దేశం ఏది?
- **బ్రెజిల్. (మొత్తం 44, స్వ.15, ర.20, కా.9)**
- ❍ ఇటీవల ఎమ్3ఎమ్ హురున్ ఇండియా సంపన్నుల జాబితాను విడుదల చేసింది. దాని ప్రకారం రూ. 2.84 లక్షల కోట్ల సంపదతో భారతదేశపు అత్యంత సంపన్న మహిళగా నిలిచింది ఎవరు?
- **రోషిణి నాడర్ మల్హోత్రా.**
- ❍ వేలిముద్రల మోసాలు అరికట్టడానికి పామ్ సెక్యూర్ డివైస్ అనే వినూత్న బయోమెట్రిక్ సాధనాన్ని అభివృద్ధి చేసిన ఐఐటి ఏది?
- **కాన్పూర్**
- ❍ ఇటీవల మలేషియాలో జరిగిన వరల్డ్ సోషల్ సెక్యూరిటీ ఫోరమ్‌లో భారత్‌కి అరుదైన గౌరవం దక్కింది. సోషల్ సెక్యూరిటీలో రాణించినందుకు గాను మనదేశం అందుకున్న అవార్డు ఏది?
- **ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అసోసియేషన్**
- ❍ ఇటీవల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ సంబంధించి రెండు కీలక బదిలీలు జరిగాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ డైరెక్టర్ జనరల్‌గా, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ డైరెక్టరుగా నియామకం అయిన వారి పేర్లేంటి?
- **ప్రవీణ్ రంజన్, ప్రవీణ్ కుమార్.**
- ❍ ఇంపాటియెన్స్ రాజిబియానా అనే కొత్త బాల్సమ్ పుష్ప జాతిని ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
- **అరుణాచల్‌ప్రదేశ్**
- ❍ 2025 హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ ఎంత?
- **85 (2024తో పోలిస్తే 5 స్థానాలు తగ్గింది)**
- ❍ ఇటీవల రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం భారతదేశంలోని ఏ రాష్ట్రంలో యుపిఐ లావాదేవీల




తలసరి వినియోగ తీవ్రత ఎక్కువగా ఉంది?
- **తెలంగాణ**
- ❍ 2025-26 సం.నకు యుఎన్ గ్లోబల్ జియోస్పేషియల్ ప్రాంతీయ కమిటీకి సహ ఛైర్ పర్సన్‌గా ఏ దేశం ఎన్నికైంది?
- **భారత్**
- ❍ అధిక దిగుబడినిచ్చే ఎక్కువ కాలం పండించే పత్తి సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అక్టోబరు 2025లో ప్రారంభించిన మిషన్ ఏది?
- **కపాస్ క్రాంతి మిషన్**
- ❍ దాడులు, వేదింపులకు గురయ్యే హిజ్రాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం అరణ్ (రక్షణ) పేరుతో వసతి గృహంను ప్రారంభించింది?
- **తమిళనాడు**
- ❍ భారతదేశం యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కి 2026-2028 కాలానికి సభ్యదేశంగా ఎన్నికైంది. కాగా ఈ యుఎన్‌హెచ్‌ఆర్‌సి ఏ సం.లో స్థాపించబడినది?
- **2000**
- ❍ భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ వాహనాలు మరియు బ్యాటరీ సబ్సిడీలకు ఏ దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) లో ఫిర్యాదు చేసింది?
- **చైనా**
- ❍ ఫిలిపైన్స్‌లోని మనీలాలో నిర్వహించిన మిసెస్ యూనివర్స్ విజేతగా భారత్‌కి చెందిన అమ్మాయి గెల్చింది. ఆమె ఎవరు?
- **షెర్రీ సింగ్**
- ❍ జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో చీనాబ్ నదిపై సవాల్ కోటె ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు పర్యావరణ కమిటి అనుమతి ఇచ్చింది. అయితే దీని సామర్థ్యం ఎంత?
- **1856 ఎమ్.డబ్ల్యు.**
- ❍ వ్యవసాయ రంగంలో కృత్రిమ మేథ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ తెలంగాణ విశ్వవిద్యాలయం ఏ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంది?
- **ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీతో**
- ❍ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు? అలాగే 2025 వరల్డ్ ఫుడ్ డే థీమ్ తెల్పండి?
- **అక్టోబరు 16** (థీమ్ - హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెటర్ ఫుడ్ & ఎ బెటర్ ఫ్యూచర్)
- ❍ ఫ్యూచర్ రెడీ రైల్వేస్ అనే థీమ్‌తో ఆసియాలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ రైల్వే ఎగ్జిబిషన్ 2025 ఎక్కడ జరిగింది?
- **న్యూఢిల్లీలో**
- ❍ ఇటీవల గనుల మంత్రిత్వశాఖ ఇటీవల సున్నపు రాయిని ప్రధానఖనిజంగా వర్గీకరించింది. అయితే సున్నపురాయి యొక్క రసాయన ఫార్ములా ఏమిటి?
- **కాల్షియం కార్బోనేట్**
- ❍ 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి ఆఫ్ గ్లోబల్ స్టాండర్డ్స్ అనే జాతీయ చొరవ కింద నామినేట్ చేయబడిన డ్జుకో లోయ ఎక్కడ ఉంది?
- **నాగాలాండ్**
- ❍ మలేషియాలో జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025లో ఆస్ట్రేలియా విజేతగా నిలవగా, భారతదేశం రజిత పతకం గెల్చుకుంది. అయితే ఈ కప్ ఏ క్రీడకు సంబంధించినది?
- **హాకీ**
- ❍ ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి బుద్ధుడి పవిత్ర అవశేషాలను ఏ దేశంలో ప్రదర్శనకు ఉంచినట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ ఇటీవల తెల్పింది?
- **రష్యా**
- ❍ వ్యవసాయ బోర్లన్నింటికి సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. దీన్ని ఎక్కడ తొలుత చేపట్టనున్నారు?
- **నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూర్ మండలంలో** 7500 బోర్లకు సౌరఫలకాలు. వ్యయం రూ. 258 కోట్లు. యస్.పి.డిసిఎల్ భరిస్తుంది.
- ❍ రెడీ, రెలవెంట్ & రెసర్జెంట్ 11 : షేపింగ్ ఎ ఫ్యూచర్ రెడీ ఫోర్స్ పుస్తకాన్ని 2025 అక్టోబరు 14న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విడుదల చేసారు. అయితే రచయిత ఎవరు?
- **అనిల్ చౌహాన్**
- ❍ బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సు 2025లో ప్రసంగించిన తొలి భారతీయ నటి ఎవరు?
- **కృతిసనన్** (యుఎన్ఓ పాపులేషన్ ఫండ్ ఇండియాకి లింగ సమానత్వ రాయబారి)
  ఈ సమావేశం థీమ్ విచ్ఛిన్నమవుతున్న ప్రపంచంలో ఆరోగ్యానికి బాధ్యత వహించడం.
- ❍ సస్టైనబుల్ ట్రేడ్ ఇండెక్స్ 2025లో ఇండియా ర్యాంక్ ఎంత?
- **23** (తొలి 3 స్థానాలు యుకె, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)
- ❍ రాష్ట్రం నుండి బయటకు వెళ్ళే వ్యక్తుల రవాణా కోసం శ్రద్ధాంజలి పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
- **అస్సాం**
- ❍ వన్యప్రాణుల చట్టం 1972ను సవరించిన మొదటి రాష్ట్రం ఏది?
- **కేరళ** (వన్యప్రాణుల సంరక్షణ కోసం ఇటీవల కోటి రూపాయలతో ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసింది)
- ❍ ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలిలో సభ్యదేశంగా (2026, జనవరి 01 నుండి 2028 వరకు 3 ఏళ్ళు)కు భారత ఎన్నోసారి ఎన్నికైంది.
- **7వ సారి** (మొత్తం సభ్యదేశాలు 47, అధ్యక్షుడు ఓమర్ జ్నిబర్ (మొరాకో)
- ❍ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో తొలి మహిళ ఫ్లైట్ ఇంజనీర్‌గా ఎవరు నియమితులయ్యారు?
- **భావనా చౌదరి**
- ❍ ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తొలి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అక్టోబరు 06న బాధ్యతలు స్వీకరించినది ఎవరు?
- **డాన్ కట్జ్** (ఇంతకుముందు ఈ పదవిలో భారత సంతతికి చెందిన గీతా గోపీనాథ్ ఉన్నారు)
- ❍ అంతర్జాతీయ స్థాయిలో జరిగే అన్ని ఫార్మాట్లలో కనీసంగా 50 మ్యాచ్‌లు ఆడిన భారత తొలి ఫాస్ట్ బౌలర్‌గా రికార్డ్ సాధించింది ఎవరు?
- **జన్‌ప్రీత్ బుమ్రా**
- ❍ సీసియం 137 రేడియోధార్మిక కాలుష్యాన్ని తగ్గించటానికి భారత దేశం ఏ దేశానికి ప్రష్యన్ బ్లూ క్యాప్సుల్స్‌ను బహుమతిగా ఇచ్చింది?
- **ఇండోనేషియా**
- ❍ భారతదేశంలో మొట్టమొదట గ్రీన్ ఫీల్డ్ ప్రైవేట్ యూనివర్సిటీ హార్ట్‌ఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసర్చ్ & ఇన్నోవేషన్ (హెచ్ఎఆర్ఐ) ఎక్కడ ప్రారంభమయినది?
- **తెలంగాణ, హైదరాబాద్.**
- ❍ ఇటీవల శాస్త్ర రామానుజన్ ప్రైజ్ 2025 ఎవరికి ప్రధానం చేసారు?
- **అలెగ్జాండర్ స్మిత్**
- ❍ పంటలను ఆశించే చీడపురుగుల సమస్యకు పరిష్కారం దిశగా సోలార్ లైట్ ట్రాపర్ పద్ధతిని తెలంగాణాలోని ఆచార్య జయశంకర్ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు ఆలోచించారు. అయితే దీన్ని ఎక్కడ ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు?
- **రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మామిడిపల్లిలో కొనారావుపేట మండలం**



ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

# జాతరలో అక్రమ వసూళ్లు దారుణం

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు లోని తేరుబజారు శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి గుడికి సంబంధం లేదని అది రోడ్డు అని జాతర సందర్భంగా ఇక్కడి అంగళ్ళ నుండి వసూళ్లు చేసే డబ్బు కుర్ణి కులస్థుల బహూత్తమ రథోత్సవ కమిటికి చెందుతుందని ఆలయ ధర్మకర్తలు చెప్పడం దేవస్థానానికి ద్రోహం చేయడమేకాదు తేరుబజారు ఉనికికే ప్రమాదం తెచ్చే విధంగా ఉంది. తేరుబజార్లో అనగా తేరుడబ్బా నుండి శ్రీ టోపయ్య స్వామి గుడి వరకు ఎమ్మిగనూరు మునిసిపాలిటీ మార్కెట్ కాంట్రాక్టర్లకు "జకాయితీ" వసూళ్ళ్లు చేసే హక్కులేదని ఎమ్మిగనూరు మున్సిపాలిటి బైలాలో పేర్కొన్నారు. మున్సిపాలిటి తేరుబజారును రోడ్డుగా పరిగణించలేదు. కానీ ధర్మకర్తలు తేరుబజారును రోడ్డుగా చెప్పడం వారి అక్రమ వసూళ్లదందా పై ప్రజలను నమ్మించే ప్రయత్నమే. శ్రీ నీలకంఠేశ్వరస్వామి గుడికి తేరుబజారు సంబంధం లేదనడం కొన్ని వందల సంవత్సరాల విధానానికి ద్రోహం చేయడమే. ప్రస్తుత దేవాలయ ధర్మకర్తలు "కుర్ణి కులస్థుల బహూత్తమ రథోత్సవ సంగం" పేరున వసూళ్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కానీ దేవాలయానికి సంబంధం లేని స్థలం అంటూ అక్రమ వసూళ్లకు రసీదులు ఇచ్చారు. దేవాలయం తరపున కాకుండా ఏవిధంగా వసూళ్లు చేసినా అది అక్రమ వసూళ్లే అవుతాయి. తేరుబజారును రోడ్డుగా చెప్పుకుంటున్నప్పుడు అక్కడ వేసిన అంగళ్లపై మున్సిపాలిటి రుసుము వసూలు చేయాలే తప్ప ప్రైవేటు వ్యక్తులు ఎట్లా వ్యాపారం నుండి డబ్బులు వసూలు చేస్తారని ప్రశ్నించారు. సంబంధించి గతంలో మున్సిపాలిటి కమిషనర్ గా మక్బూల్ బాషా పనిచేసినప్పుడు కొందరు జాతరలో జకాయితీ పేరున అక్రమవసూళ్లు చేయడానికి సిద్ధపడితే నేను దీన్ని అడ్డుకున్నాను. అని కోనేరు గుర్తు చేశారు అప్పుడు అక్రమ వసూళ్లదారులు తేరుబజారు రోడ్డు అని మున్సిపాలిటి ఆస్థి అని చెప్పడం జరిగింది. నేను దీన్ని ఒప్పుకోకుండా మున్సిపాలిటి బైలాలో రాసిన నిర్ణయాన్ని వివరించాను. అందుకు కమిషనర్ కూడా ఒప్పుకొని "జకాయితి" వసూళ్లకు ఒప్పుకోలేదు. తేరుబజారు పై మున్సిపాలిటి కి ఎటువంటి హక్కు లేదని ఆయన తేల్చి చెప్పడం జరిగింది అన్నారు. ఆశ్రయించడం జరుగుతూ ఉంది. దేవాదాయ అధికా పోలీసులు ఈ అక్రమ వసూళ్లపై సుమోటో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

**:- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో టిజిబి, లక్కీ టు వెంకటేశ్వర్లు యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నగరంలో క్రీడల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. క్రికెట్ పోటీలలో 80జట్లు పాల్గొనడం విశేషం అన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ధ్యేయంగా టీజీబి, లక్కీటు వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి, తన తనయుడు టీజీ భరత్ పేరు మీద మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండో బహుమతిగా రూ.50వేలను నిర్వాహకులు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా క్రమశిక్షణ గల



యువ క్రీడాకారులతో టీజీ వెంకటేష్

పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి వారు ఎంచుకున్న రంగాలలో మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని టీజీ తెలిపారు. అలాగే క్రీడల్లో పాల్గొని గెలుపోటముల ను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే అటుపోట్లను తట్టుకునే శక్తి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు లక్కీ టు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి


శ్రీకృష్ణ దేవరాయులుకు నివాళులర్పిస్తున్న బిసి నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** శ్రీ కృష్ణ దేవరాయ జయంతి సందర్బంగా శనివారం నగరంలోని శ్రీ కృష్ణ దేవరాయ కూడలిలోని శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డిసిఎంఎస్ ఛైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యాదవరాజులలో శ్రీకృష్ణ దేవరాయలు అగ్రగన్యుడు, జనరంజకుడు, పరిపాలన అధ్యక్షుడైన తన పరిపాలన కాలంలో నీటి సరఫరాలోగాని, రోడ్లు విస్తరించడంలో మొదలగు సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు మంచి పరిపాలన సాగించారన్నారు. యాదవులు, బిసిలు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిఎం చంద్రబాబునాయుడు పల్లా శ్రీనివాసరావుని రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్‌ను నియమించి బిసిలకు పెద్దపీఠ వేశారన్నారు. అలాగే బిసిలకు రక్షణ చట్టం తీసుకొస్తామని మాటిచ్చిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్లీన్ ఎనర్జీ రంగంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:**



మంత్రి బి.సి (ఫైల్ ఫోటో)

క్లీన్ ఎనర్జి రంగంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టడంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాకినాడలో 13వేల కోట్లతో ఎ.ఎం గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటు కావడం శుభసూచికమన్నారు. 495 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్ ద్వారా 2600మందికి ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. దేశంలోనే అతి పెద్ద పర్యావరణ హిత పరిశ్రమల్లో ఒకటిగా ఈ ప్లాంట్ నిలవడం గర్వకారణమన్నారు. ఏడాదిలోనే ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం స్పీడ్ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. పర్యావరణ అనుకూల విధానాలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఒక నిదర్శనమని తెలిపారు. కాకినాడ పోర్టుకు కేవలం ఒక కిలోమీటరు దూరంలో ప్లాంటు ఉండటం ప్రపంచస్థాయి ఎగుమతులకు గొప్ప అవకాశమన్నారు. అస్థిర ప్రభుత్వం సమర్ధవంతమైన నాయకత్వంపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు నాయకత్వంలో ప్రపంచస్థాయి పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారిందని తెలిపారు.

## తప్పిపోయిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** తెలంగాణ పరిధిలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఎస్.శంకరయ్య శ్రీశైలం వచ్చి తప్పిపోయినట్లు అతని అల్లుడు శ్రీనివాసులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు శ్రీశైలంలో అతను ఆచూకీ కోసం వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో సున్నిపెంటలో సీఐ గంట సుబ్బారావుకు విషయాన్ని తెలియజేశారు. ఈ మేరకు సీఐ పోలీస్ సిబ్బందితో టీం ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో సున్నిపెంటలో అతని ఆచూకీ కనుగొని శనివారం బంధువులకు శంకరయ్యను అప్పగించారు.

## శ్రీశైల దేవస్థానానికి వెండి వస్తువుల విరాళం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థానానికి జ్యోతిర్మయి (హైదరాబాద్) వారు ఒక వెండి పళ్ళెం,రెండు వెండి గిన్నెలు,ఒక వెండి దీపం విరాళంగా సమర్పించారు.అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని పర్యవేక్షకులు గంజి రవి,ఆలయ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,జూనియర్ అసిస్టెంట్ సావిత్రికి అందజేశారు.ఈ వెండి వస్తువుల బరువు 630 గ్రాములు.ఈ సందర్భంగా దాతను వేద ఆశీర్వచనలతో శేష వస్త్రం, లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

## ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలిసిన టిడిపి నాయకులు


ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు పుష్పగుచ్ఛం అందించిన గుడిసె కృష్ణమ్మ, నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డిఐజి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, డిసిఎంఎస్ ఛైర్మన్ వై నాగేశ్వర రావు యాదవ్, నాయకులు నాగరాజు, శ్రీరాములు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్బంగా జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, నేరాల నియంత్రణపై గుడిసె కృష్ణమ్మ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో చర్చించారు.

**కోనవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం క్రిష్ణదొడ్డి కొండపై వెలసిన సతిసమేత శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి శనివారం భక్తులు విశేష పూజలందించారు.కొండపైవెలసిన సతిసమేత వెంకటేశ్వరుడు అలివేలు మంగమ్మ,భూదేవిల మూల విగ్రహాలకు భక్తులు ప్రతి శనివారం అభిషేక,ప్రత్యేక పుష్ప పత్రాలతో పూజలు నిర్వహించారు.అదేవిదంగా స్వామివారికీ ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## బివిజీ రాంజీపై తప్పుడు ప్రచారాలు సహించం

**–బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి**

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బివిజీరాంజీపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని నంద్యాల జిల్లా బీజేపీ మోర్చా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన బండిఆత్మకూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారాస్వామి నంద్యాలకు రానున్నారని తెలిపారు. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అదేశానుసారం నంద్యాల జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో రైతుల సమస్యలపై మరియు పెండింగ్ ప్రాజెక్టులపై మంత్రులను, ఎంపిలను, ఎమ్మెల్యేలను బీజేపీ కిసాన్ ఆధ్వర్యంలో కలసి సమస్యలను వివరిస్తామన్నారు. రైతు సమస్యలను బీజేపీ జనతా వారధి ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున సంక్షేమ పథకాలపై బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గ్రామాలలో కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేస్తామన్నారు. బివిజీ రాంజీపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని కిసాన్ మోర్చా ద్వారా తప్పుడు ప్రచారం ఎండగట్టి ప్రజలకు పథకంలోని నిజాలను తెలుపుతామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జిల్లా అధ్యక్షులు మధు ఆదేశానుసారం జిల్లాలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా కిసాన్ మోర్చా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు సాయిధత్, చిరంజీవి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మద్దిలేటి, శివరామిరెడ్డి, రాజారెడ్డి, కార్యదర్శులు బోమ్మిరెడ్డి బాలారాజు, చిట్టిబాబు, మల్లికార్జున , గోవర్ధన్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిజ్జం సుబ్బారెడ్డి